అంబులెన్స్ లేక అవస్థలు

- మండలంలో అందుబాటులో లేని 108
- రోగులకు, ప్రమాద బాధితులకు తప్పని తిప్పలు
- అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలు కోల్పోతున్న వైనం
- చొరవ చూపని అధికారులు, నాయకులు



అంబులెన్స్ లేని మాగనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

మాగనూర్: మండల కేంద్రంలో అంబులెన్స్ లేక ఆయా గ్రామాల ప్రజలు అవస్థలు పడుతున్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులను ఆస్పత్రులకు తరలించేందుకు, గ్రామీణ ప్రాంత ప్రజలు అనారోగ్యానికి గురైనప్పుడు, గర్భిణులకు అత్యవసర సేవలు అందించేందుకు 108 వాహనం లేక ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. అయితే ఉమ్మడి మాగనూర్, కృష్ణ మండల ప్రజాప్రతినిధులు, అధికారులకు చొరవ చూపకపోవడంతో 108 వాహనం కోసం ఎదురుచూపులు తప్పడం లేదు.

కేటాయింపు ఎప్పుడో..?

గతంలో చాలాసార్లు అంబులెన్స్ కోసం ఉమ్మడి మండల ప్రజలు మొరపెట్టుకున్నారు. అయితే పలు మార్లు మండల కేంద్రానికి 108 వాహనం మంజూరవుతుందని అదరగొట్టారు. కానీ ప్రజలకు మాత్రం ఆ ఉహగహనాన్ని నీటి మూటలుగానే మిగిలాయి. ప్రజలకు అందుబాటులో ఉంటుందని ప్రజలు ఆశగా ఎదురు చూశారు. కాని నేటికి అందుబాటులోకి రాలేదు. అంబులెన్స్ మండలానికి కేటాయిస్తారో తెలియని పరిస్థితి.

29 గ్రామ పంచాయితీలు..

ఉమ్మడి కృష్ణా, మాగనూర్ మండలాల్లోని 29 గ్రామపంచాయితీలో 34 గ్రామాలు ఉన్నాయి. ప్రస్తుతం సూమారు 50 వేలకు పైబడి జనాభా ఉంది. ఇదిలా ఉండగా.. వెద్య సేవల కోసం మండల కేంద్రంతో పాటు మక్తల్‌లో ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి. కానీ అబులెన్స్ సౌకర్యం కల్పించలేదు. ఉమ్మడి మండలం కర్ణాటక రాష్ట్రానికి అతి చెరువలో ఉండటంతోపాటు తెలంగాణ రాష్ట్రానికి చివరగా ఉండటంతో వైద్యసేవల కోసం ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఎవరికైనా అనారోగ్య సమస్య తలెత్తినా దిక్కుతోచని స్థితిలో ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించక తప్పడం లేదు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రత్యేక చొరవ తీసుకుని 108 అంబులెన్స్ కేటాయించాలని ఉమ్మడి మండల వాసులు కోరుతున్నారు.

మక్తల్ నుంచి..

ఉమ్మడి మండల కేంద్రంలోని పీహెచ్‌సీకి అంబులెన్స్ లేదు. దీంతో కొన్ని సందర్భాల్లో 108 కాల్ చేస్తే, ఎప్పుడో ఒకసారి 10కిల్లో మీటర్ల దూరంలోని మక్తల్ నుంచి వస్తుంది. ఈ వాహనం సైతం చాలా సార్లు అందుబాటులో లేకపోవడంతో బాధితులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

వాహనం కేటాయించాలి..

మండలానికి ప్రత్యేకంగా 108 వాహనం కేటాయించాలి. అత్యవసర పరిస్థితులల్లో వైద్యసేవల కోసం ఆలస్యమవుతోంది. దీంతో చాలా ఇబ్బందులు పడుతున్నాం. 108 మండలానికి కేటాయిస్తే బాధితులను సకాలంలో ఆస్పత్రులకు తీసుకెళ్లొచ్చు. ఇకనైనా మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు చర్యలు తీసుకోవాలి.

– సాయిబన్న, మాగనూర్

ఇబ్బందులు పడుతున్నాం..



మండల కేంద్రంలో అంబులెన్స్ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. 108కు కాల్ చేస్తే, మక్తల్ నుంచి రావాల్సి వస్తోంది. ఏదైనా ప్రమాదం జరిగినా.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి జిల్లా ఆస్పత్రికి రెఫర్ చేస్తున్నారు. దీంతో పేదలు ఇబ్బందులు పడుతున్నారు.

– పల్లె మారెప్ప, మాగనూర్

త్వరలో అందుబాటులోకి వస్తుంది

ప్రస్తుతం అక్కడ ప్రజలు, రోగులు పడుతున్న ఇబ్బందులు తమ దృష్టికి వచ్చింది. సంబంధిత అధికారులతో మాట్లాడటం జరిగింది. మాగనూర్ మండల కేంద్రంలో అంబులెన్స్ అందుబాటులోకి త్వరలోనే వస్తుంది. ఇక్కడి ప్రజల ఇబ్బందులు తొలగిస్తాం.

– శైలజ జిల్లా ఇన్‌చార్జి డీఎంహెచ్‌ఓ

క్లుప్తంగా

తహసీల్దార్‌గా సతీష్‌కుమార్



మాగనూర్: మండల తహసీల్దార్‌గా సతీష్‌కుమార్ బాధ్యతలు స్వీకరించారు. ఉట్కూర్ మండలం నుంచి ఆయన డిప్యూటేషన్‌పై మండల తహసీల్దార్‌గా వచ్చారు. గతంలో ఇక్కడ పనిచేసి తహసీల్దార్ తిరుపతి ఉట్కూర్‌కు బదిలీపై వెళ్లడంతో గతకొన్ని నెలలుగా ఇక్కడ డీటీగా పనిచేస్తున్న అమీర్ ఇన్‌చార్జి తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సతీష్‌కుమార్ మాట్లాడుతూ.. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటు రెవెన్యూ పరమైన సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం రెవెన్యూ సిబ్బంది తహసీల్దార్‌కు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో డీటీ అమీర్, ఆర్ఐ శ్రీశైలం, జూనియర్ అసిస్టెంట్ సురేష్, రికార్డు అసిస్టెంట్ ఫరిద్ తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రకు తరలిన నాయకులు



నర్వ: అలంపూర్ నుంచి హైదరాబాద్ వరకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ చేపట్టిన పాదయాత్రకు మండలం నుంచి ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ చౌరస్తాలో వాహన శ్రేణిని జిల్లా ఎంఎస్పీ అధ్యక్షుడు గుడిసె వెంకటయ్య ప్రారంభించి మాట్లాడారు.. వర్గీకరణ సాధించే వరకు పోరాటం ఆగదన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

దాతృత్వం చాటుకున్న దండుఅయ్యప్ప



నర్వ: మండల కేంద్రంలోని జెడ్పీఉన్నత పాఠశాలలో వలంటీలర్ల ఏర్పాటుకోసం బీఆర్ఎస్ మండల నాయకులు దండు అయ్యప్ప తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా హెచ్ఎం రాజేష్ విజ్ఞప్తి మేరకు రెండు నెలల వేతనం రూ. 13వేలు అందజేశారు. మండల కేంద్రంలో దుర్గామాత విగ్రహం కోసం యాదవసంఘం సభ్యులు అభ్యర్థించగా వారికి రూ. 21వేలు విరాళంగా అందించారు. అనంతరం దండు అయ్యప్పను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎంపీడీఓ సుదర్శన్, ఉపాధ్యాయులు గోవింద్, తిరుపతి రెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ రఫీ పాల్గొన్నారు.

క్రీడాకారుడికి ఆర్థికసాయం అందజేత



మాగనూర్: తెలంగాణ స్టేట్ సౌత్‌జోన్ జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ 110 మీటర్ల హడిల్స్‌లో మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన జనార్దన్ అనే యువకుడు కరీంనగర్ పట్టణంలో జరిగిన తొమ్మిదోవ అథ్లెటిక్స్ సౌత్‌జోన్ పోటీలో బంగారు పథకాన్ని సాధించాడు. దీంతో పాఠశాల హెచ్ఎం నర్సింహులు ఆధ్వర్యంలో శనివారం యువకుడిని శాలువాతో సన్మానిచారు. అనంతరం ఉపాధ్యాయుల తరపున రూ. 15వేలు ఆర్థికసాయం అందజేశారు. జనార్దన్ భవిష్యత్‌లో మరింత ఎదిగి జాతీయ, అంతర్జాతీయస్థాయిలో పోటీలో పాల్గొని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలి

నారాయణపేట: అఖిల భారత యాదవ మహాసభ శతాబ్ది ఉత్సవాలను పురష్కరించుకొని జిల్లా కేంద్రంలో ఈ నెల 8న నిర్వహిస్తున్న యాదవుల ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని యాదవ మహాసభ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సమ్మేళనంలో రాష్ట్ర గొర్రె కాపరుల చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్, మహాసభ సెక్రటరీ జనరల్ సి అశోక్‌కుమార్ యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకట నర్సయ్యయాదవ్, హైకోర్ట్ న్యాయవాదులు గోకుల్ రామారావు యాదవ్, లక్ష్మీనారాయణ యాదవ్, సీనినటి కరాటే కళ్యాణి యాదవ్ ముఖ్యఅతిథులుగా పాల్గొని మార్గదర్శనం చేస్తారని తెలిపారు. ఆత్మీయ సమ్మేళనంలో జిల్లాలోని యాదవ సమాజం అంతా పాల్గొని దిగ్విజయం చేయాలని కోరారు.

13 నుంచి మరికల్‌లో 9వ జోనల్ క్రీడలు



ఏర్పాట్లను పరిశీలిస్తున్న ప్రిన్సిపాల్

మరికల్: బాలికల గురుకుల పాఠశాలలో ఈ నెల 13నుంచి 16వరకు 9వ జోనల్ స్పోర్ట్స్' మీట్ క్రీడ పోటీలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ అనురాధ తెలిపారు. శనివారం వారు క్రీడపోటీలకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ.. గద్వాల్, నారాయణపేట, మహబూబ్‌నగర్ జిల్లాల నుంచి 11గురుకుల పాఠశాలకు చెందిన 535మంది క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. అండర్ 14, 17, 19 విభాగల్లో బాల్‌బాడ్మిటన్, వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, టెన్‌కాయిట్, క్యారం, చేస్, లాంగ్‌జంప్, జంప్, హ్యాండ్‌బాల్‌తోపాటు అథ్లెటిక్స్ పోటీలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అర్చన, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ మీనాక్షి, ఆర్గనైజర్స్ యాదమ్మ, రాములమ్మ, స్వరూపరాణి, శరణ్య, అనపూర్ణ, కవిత, నవీన్, మల్లేష్, శ్రీనివాస్, వెంకటకృష్ణ పాల్గొన్నారు.

పీవైఎల్ మహాసభలను విజయవంతం చేయండి

నారాయణపేట: మహబూబాబాద్‌లో నిర్వహించే పీవైఎల్ 8వ మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి ప్రతాప్, సహాయ కార్యదర్శి సలీం పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో వాల్‌పోస్టర్లను వారు ఆవిష్కరించి మాట్లాడారు.. దేశంలో, రాష్ట్రంలో యువకులు చెడువ్యసనాలకు బానిసై వారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన పాలకులు, కులమత రాజకీయాలకు యువకులను కులం మత్తువైపు మత్తెక్కిస్తున్నారని అన్నారు. ప్రధాని మోదీ సంవత్సరానికి రెండుకోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పిన ప్రభుత్వరంగ సంస్థలను అమ్మడమే కాకుండా దేశాన్ని అప్పులపాలు చేస్తున్నారన్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుతాలపై ఉందన్నారు.



వాల్‌పోస్టర్‌ను విడుదల చేస్తున్న పీవైఎల్ నాయకులు

కార్యక్రమంలో పీవైఎల్ నాయకులు ఇస్మాయిల్, హన్మంతు, రాము, కృష్ణ, రవి, మౌలాలి, బాలకృష్ణ, గులాం రసూల్, ప్రశాంత్, బాలకృష్ణ, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యలు పరిష్కరిస్తాం

ఊట్కూరు: పెండింగ్‌లో ఉన్న రెవెన్యూ సమస్యలను పరిష్కరిస్తామని తహసీల్దార్ శివశ్రీనివాస్ అన్నారు. శనివారం విధులు నిర్వహిస్తున్న తహసీల్దార్ సతీష్‌కుమార్ మాగనూర్ మండలానికి బదిలీపై వెళ్లడంతో ఆయన స్థానంలో ఈయన వీధుల్లో చేరారు. ఈ మేరకు.. ఆయన మాట్లాడుతూ కొల్లాపూర్ మండల నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు. కార్యాలయంలో పెండింగ్‌లో ఉన్న కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ తదితర రెవెన్యూ పనులను త్వరలో పరిష్కరిస్తామన్నారు. ప్రభుత్వం ద్వారా వచ్చే సంక్షేమపథకాలను అర్హులకు అందించేందుకు కృషిచేస్తామన్నారు. పకడ్బందీగా ఓటరు జాబితాను తయారు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రాఘవేందర్‌రెడ్డి, ఆర్ఐ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తహసీల్దార్

ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలి



నర్వలో ఆర్ఐ కృష్ణారెడ్డికి వినతిపత్రాన్ని అందిస్తున్న ఆశా కార్యకర్తలు

మక్తల్: ప్రభుత్వం ఆశాకార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని శనివారం పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట చేపడుతున్న సమ్మెకు వార్డుకౌన్సిర్ ప్రశన్నరెడ్డి మద్ధతు తెలిపి మాట్లాడారు.. గత 19 రోజులుగా సమ్మె కొనసాగుతున్న ప్రభుత్వం స్పందించకపోవడం సోయనీయమన్నారు. ప్రభుత్వం స్పందించి వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో గోవింద్‌రాజు, ఇందిర, అనిత, యశోద, శాంతమ్మ, గోవిందమ్మ, పార్వతమ్మ, అమీనా, అనురాధా, నర్సమ్మ, వెంకటమ్మ, రస్వాతి, లక్ష్మి, స్వప్న పాల్గొన్నారు.

నర్వ: ఆశాకార్యకర్తలకు కనీస వేతనం రూ. 18 వేలు ఇవ్వాలని తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మె చేస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం ఆర్ఐ కృష్ణారెడ్డికి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని వారు అందజేశారు. అనంతరం సీఐటీయూ జిల్లా నాయకులు మహేందర్ మాట్లాడుతూ.. ఆశాకార్యకర్తలు చేపట్టిన నిరసన కార్యక్రమాలను ప్రభుత్వం గుర్తించి వెంటనే వారి డిమాండ్లను నెరవేర్చాలన్నారు. కార్యక్రమంలో ఆశాలు అంజమ్మ, అనిత, లావణ్య, నారాయణమ్మ, సుజాత, లక్ష్మీ, నందిని జ్యోతిపాల్గొన్నారు.

ఊట్కూరు: ప్రభుత్వం ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలని ఎంపీటీసీ కిరణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలో కొనసాగుతున్న నిరసన కార్యక్రమానికి ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు.. ప్రభుత్వం ఆశాకార్యకర్తల వేతనాన్ని రూ. 18వేలకు పెంచాలని వారికి ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీటీసీ హన్మంతు, ఆశా కార్యకర్తలు శివమ్మ, బాలమణి, ఆకాశవాణి, శైలాజిబేగం, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న హెడ్‌కానిస్టేబుల్‌కు సన్మానం



హెడ్‌కానిస్టేబుల్‌ను సన్మానిస్తున్న ఎస్ఐ, ఇతర సిబ్బంది

నర్వ: మండల పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హెడ్‌కానిస్టేబుల్ తిరుపతయ్య బదిలీపై మహబూబ్‌నగర్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆయనను సిబ్బంది శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్ఐ కురుమయ్య మాట్లాడుతూ.. పోలీస్‌స్టేషన్‌లో విధులు సక్రమంగా నిర్వర్తించి బదిలీపై వెళ్లిన తిరుపతయ్య సేవలు మరువలేనివన్నారు. కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్స్ శంకర్, అశోక్, నాసి, రహీం, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ పనుల అక్రమాలపై ఫిర్యాదు



ఎంపీడీఓ సద్గుణకు వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

మక్తల్: మండలంలోని సామాన్‌పల్లిలో జరిగిన ఉపాధిహామీ పనుల్లో అక్రమాలు జరిగాయని గ్రామస్తులు శనివారం ఎంపీడీఓ సద్గుణకు వినతిపత్రం అందజేశారు. గ్రామంలో జరిగిన ఉపాధిహామీ పనులపై కార్యదర్శి, మేటిలు, సర్పంచ్, టెక్నికల్ అధికారుల పాత్ర ఉందని గ్రామస్తులు తెలిపారు. కొంతమంది మేటీలు అక్రమాలకు పాల్పడ్డారన్నారు. సామాన్‌పల్లిల్లో ఉపాధి హామీ పనులపై విచారణ జరిపించాలని గ్రామస్తులు తెలిపారు. ఈ విషయమై సర్పంచ్‌ను వివరణ కోరగా తనకు ఎలాంటి సమాచారం లేదని తెలిపారు.

అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం



చేపపిల్లలను చెరువులో వదులుతున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

కోయిల్‌కొండ: గ్రామాలాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని వివిధ గ్రామాల్లో పంచాయతీ భవనాలకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం చెరువుల్లో చేపపిల్లలను విడుదల చేశారు. నూతన బస్టాండ్‌లకు శంకుస్థాపన, క్రీడాప్రాంగణాలను ప్రారంభం, స్పోర్ట్స్ కిట్లు, ట్రాక్టర్ల పంపిణీ, ప్రకృతి వనం ప్రారంభం కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఎంపీపీ శశికళ, జెడ్పీటీసీ విజయ్‌భాస్కర్‌రెడ్డి, వైస్ఎంపీపీ కృష్ణయ్యయాదవ్, సర్పంచ్‌లు కృష్ణయ్య, కరుణాకర్‌రెడ్డి, కల్పన, నాయకులు బచ్చిరెడ్డి, భీంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బతుకమ్మ చీరల పంపిణీ



మాగనూర్‌లో చీరలను అందజేస్తున్న జెడ్పీటీసీ వెంకటయ్య



మరికల్‌లో..

మాగనూర్: మండల పరిధిలోని బైరంపల్లి, ఓబ్లాపూర్, కొత్తపల్లి, అమ్మపల్లి తదితర గ్రామాల్లో శనివారం మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ వెంకటయ్య మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతిలో భాగమైన బతుకమ్మపండుగను ఆడబిడ్డలు సంతోషంగా జరుపుకోవాలని కోరారు. ప్రతి సంవత్సరం కేసీఆర్ ప్రజలకు పండుగ ఖర్చుతగ్గిస్తూ నిజమైన దసరా పండగా తెస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ ఎల్లారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వెంకట్‌రెడ్డి, సోషల్‌మీడియా కన్వీనర్ ఈశ్వర్‌యాదవ్, పంచాయతీ కార్యాదర్శులు తదితరులు పాల్గొన్నారు.

మరికల్: మండలంలోని తీలేర్, వెంకటాపూర్, పూసల్‌పహాడ్, రాకొండ, కన్మనూర్ గ్రామాల్లో శనివారం జెడ్పీవైస్ చైర్‌పర్సన్ సురేఖ, ఎంపీపీ శ్రీకళ మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతి దసరాకు బతుకమ్మ చీరలను అందజేసి మహిళలను గౌరవిస్తుందన్నారు. అలాగే యువతకు స్పోర్ట్స్ కిట్స్‌ను అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రవి, సర్పంచ్‌లు రేవతమ్మ, యాదమ్మ, రాజు, నాయకులు తిరుపతయ్య, రాజవర్ధన్‌రెడ్డి, సంపత్, రాజేష్, రామచంందర్‌రెడ్డి, నర్సింహులు, కృష్ణారెడ్డి, హన్మిరెడ్డి, రాజేందర్‌రెడ్డి, మల్లేష్, సత్యారెడ్డిలు పాల్గొన్నారు.

ఎస్సీ ఉపకులాలకు 'దళితబంధు' ఇవ్వాలి



మాట్లాడుతున్న నార కొండయ్య

మరికల్: ఎస్సీ ఉపకులాలకు కూడా ప్రభుత్వం మంజూరు చేసిన దళితబంధు అమలు చేయాలని హక్కుల పోరాట సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నార కొండయ్య అన్నారు. శనివారం మండలంలోని ఇళ్లులేని ఎస్సీ కుటుంబాలతో ఆయన పరిశీలించి మాట్లాడారు. ప్రజాప్రతినిధులకు ఎస్సీలు అనగానే కేవలం ఒకే కులం గుర్తుకోస్తుందని వారికి మాత్రమే ప్రభుత్వ సంక్షేమఫలాలు అందడం ఎంత వరకు న్యాయమన్నారు. ప్రభుత్వం ఇటీవల మంజూరు చేసిన దళితబంధు గృహలక్ష్మి కేవలం ఎస్సీలో ఒకేకులానికి కేటాయించడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎస్సీలకోసం అమలు చేస్తున్న ప్రతిపథకంలో ఎస్సీ ఉపకులాలకు కూడా కేటాంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బుడగ జంగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న మధ్యాహ్నభోజన కార్మికుల సమ్మె



నారాయణపేటలో సమ్మెలో మాట్లాడుతున్న కెంచ నారాయణ



మద్దూర్‌లో..



మాగనూర్‌లో కళ్లకుగంతలు కట్టి నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

నారాయణపేట: జిల్లా కేంద్రంలోని డీఈఓ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన కార్మికులు సమ్మె కొనసాగిస్తున్నారు. ఈ సమ్మెకు శనివారం సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ టౌన్ కార్యదర్శి కెంచ నారాయణ మద్దతు తెలిపి మాట్లాడారు.. మధ్యాహ్నం భోజనం కార్మికులకు భోజనం పెట్టే బిల్లులు పెండింగ్ పెట్టడంతో వారు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వారికి శాశ్వత గుర్తింపు కార్డులు, బిల్లులు నెలనెల ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా పార్టీ నాయకులు సలీం తదితరులు పాల్గొన్నారు.

మద్దూరు: మధ్యాహ్నభోజన కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మోహన్, హన్మంతు, అశోక్ డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మార్సీ కార్యాలయం ఎదుట చేపట్టినా సమ్మె శనివారానికి పదోరోజుకు చేరింది. కార్మికులు కళ్లకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. పెండింగ్ బిల్లుల చెల్లింపులు తదితర డిమాండ్లను సాధించేవరకు వీరి సమ్మెకు మద్దతు పలుకుతున్నట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్మికులు పద్మమ్మ, సలీమా, గోవిందమ్మ, లలిత, తదితరులు పాల్గొన్నారు.

మాగనూర్: మధ్యాహ్నభోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని 12రోజులుగా సమ్మెచేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడానికి నిరసిస్తూ శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట కళ్లకు గంతలు కట్టుకుని వినూత్న నిరసన చేశారు. ఈమేరకు.. సీఐటీయూ జిల్లా కో -కన్వీనర్ ఆంజనేయులు మాట్లాడుతూ.. కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. అసెంబ్లీ సమావేశంలో సీఎం కేసీఆర్ ప్రకటించిన బిల్లులు 17నెలలైనా విడుదల చేయలేదన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులు అప్పులుచేసి మరి వంటలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు ప్రమీల, శంకరమ్మ, ఉమా, సారాలక్ష్మి, దేవమ్మ, గంగమ్మ, బాబు తదితరులు పాల్గొన్నారు.

పూర్వవిద్యార్థులకు సన్మానం

మాగనూర్: మండల కేంద్రంలోని శ్రీ ప్రతిభ విద్యానికేతన్ పాఠశాలకు చెందిన 9 మంది పూర్వ విద్యార్థులు వివిధ రంగాలో ఉద్యోగాలు సాధించడంతో శనివారం పాఠశాల యాజమన్యం వారికి ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఫౌండర్ శ్రీనివాసులు మాట్లాడుతూ.. ఇద్దరు కానిస్టేబుల్స్, ఒకరు పోస్టుమాన్, యూనియన్‌బ్యాంక్, ఇద్దరు అగ్నివీర్, జూనియర్ లైన్‌మెన్, హాస్టల్ హెల్పర్‌లుగా ఉద్యోగాలు సాధించారు. విద్యార్థులు మాట్లాడుతూ.. చాలా మంది ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం పాఠశాల లక్ష్యం నెరవేరిందని, ఈ ప్రయత్నం ఇంకా ఉన్నత లక్ష్యం చేరేలా ప్రతిభ యాజమాన్యం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో నరేందర్, రాఘవేంద్ర, దండు సాయిబన్న, కతలప్ప, ఉపాధ్యాయులు బృందం మధుసూదన్, మహేశ్వరి, యేసు, సువర్చల, ప్రియాంక, చెన్నప్ప, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.



పూర్వవిద్యార్థులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

పండుగలను సంతోషంగా జరుపుకోవాలి

ఆత్మకూర్: పట్టణంలోని పాతమున్సిపాలిటీ కార్యాలయంలో 3,600 మంది మహిళలకు చైర్‌పర్సన్ గాయత్రి, వైస్‌చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, కమిషనర్ నాగరాజు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రవియాదవ్, కౌన్సిలర్లు చెన్నయ్య, అశ్విన్‌కుమార్, మహేశ్వరి, పోషన్న, యాదమ్మ, నాగలక్ష్మీ, మండ్లరామకృష్ణ, తబస్సూంమోసీన్, కోఆప్షన్ సభ్యులు కిషన్‌చంద్, రియాజ్‌అలీ, జ్యోతి, షాహీన్‌బేగంలు ఉన్నారు.